**జాయ్‌శ్రీ దాస్**

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్‌వో) జాతీయ ప్రెసిడెంట్‌గా జాయ్‌శ్రీ దాస్ వర్మ ఎంపిక య్యారు. 2024-25 సంవత్సరానికి 41వ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాప్రో మేనే జ్‌మెంట్ సొల్యూషన్స్ మానవ వనరుల విభాగ డైరెక్టర్‌గా ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఆమె ప్రస్తుతం ఈశాన్య భారతదేశానికి ఇజ్రాయెల్ గౌరవ కాన్సుల్‌గా పని చేస్తున్నారు. ఎఫ్ఎ ల్‌వోను 1989లో స్థాపించారు. దీనిలో 75,000 మందికి పైగా సభ్యులు ఉన్నారు.

# చక్రీయ నిరుద్యోగిత ఏర్పడటానికి ఏ ఆర్థిక అంశం తోడ్పడుతుంది?

**1. కింది వాటిని జతపర్చండి.**

ఎ. P- సూచిక — 1. రావలియన్ అండ్ దత్
బి. తలల లెక్కింపు నిష్పత్తి — 2. అమర్త్య సేన్
సి. గినీ సూచిక — 3. దండేకర్ అండ్ ధర్
డి. పేదరిక వ్యత్యాస సూచిక — 4. గినీ

1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**2. డాక్టర్ ఎన్‌సీ సక్సేనా కమిటీపై కింది వివరణలను పరిశీలించండి.**

ఎ. 2008, అక్టోబర్ 2న భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డాక్టర్ ఎన్‌సీ సక్సేనా కమిటీని నియమించింది
బి. ఆ కమిటీ తన రిపోర్టును 2009, ఆగస్టు 21న సమర్పించింది
సి. బీపీఎల్ జాబితా నుంచి గ్రామీణ గృహాలను ఆటోమేటిక్‌గా మినహాయించడానికి మోటారు వాహనాలు యాంత్రిక వ్యవసాయ సామగ్రి కలిగి ఉండటాన్ని ఒక ప్రామాణికంగా ఈ కమిటీ సూచించింది
డి. బీపీఎల్ జాబితాలోకి గ్రామీణ గృహాలను ఆటోమేటిక్‌గా చేర్చుకోవడానికి కమిటీ చేసిన సిఫారసుల్లో ఒకటి ఏమిటంటే ఒంటరి మహిళలు నేతృత్వం వహించే గృహాలను ఆటోమేటిక్‌గా చేర్చుకోవాలి

**సరైన జవాబును ఎంపిక చేయండి?**

1) ఎ, సి, డి  2) ఎ, డి
3) ఎ, బి, సి  4) బి, సి, డి

**3. కింది వాటిలో భారతదేశంలోని పేదరికం అధ్యయనంతో సంబంధం లేనిది?**

1) సంతానం కమిటీ
2) రంగరాజన్ కమిటీ
3) లక్డావాలా ఎక్స్‌పర్ట్ గ్రూప్
4) టెండూల్కర్ ఎక్స్‌పర్ట్ గ్రూప్

**4. కింది వాటిలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లక్షణం కానిది?**

ఎ. కనీస వేతన ఉపాధిహామీ
బి. పనికి హక్కు కల్పించే పథకం
సి. గ్రామీణ ప్రాంతంలో వేతనంతో కూడిన ఉపాధి కల్పన
డి. పోషకాహారాన్ని సమకూర్చడం

1) ఎ, సి  2) ఎ, బి, డి
4) డి  4) పైవేవి కాదు

**5. కింది ఉపాధి పథకాలను ప్రారంభించిన తేదీ ఆధారంగా కాలక్రమానుసారం అమర్చండి.**

ఎ. స్వర్ణ జయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన
బి. స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన
సి. రూరల్ ల్యాండ్‌లెస్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రామ్
డి. జవహర్ రోజ్‌గార్ యోజన

1) బి, సి, డి, ఎ  2) డి, ఎ, బి, సి
3) ఎ, డి, సి, బి  4) సి, డి, బి, ఎ

**6. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద ప్రమాదాల నుంచి బీమా భద్రతకు పాలసీ దారుడు ఎంత వార్షిక ప్రీమియం కట్టాలి?**

1) సర్వీస్ పన్ను కాకుండా రూ.20
2) సర్వీస్ పన్నుతో కలిపి రూ.20
3) సర్వీస్ పన్ను కాకుండా రూ.436
4) సర్వీస్ పన్నుతో కలిపి రూ.436

**7. కింది వాటిని జతపర్చండి.**

ఎ. TRYSEM — 1. 1982
బి. SITRA — 2. 1988
సి. DWACRA — 3. 1979
డి. MWS — 4. 1992

1) ఎ-1, బి-2, సి-3, డి-4



2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**8. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. జైల్ కాస్ట్ ఆఫ్ లివింగ్ పేరుతో పేదరికాన్ని అంచనా వేసినవారు – దాదాభాయ్ నౌరోజీ
బి. పావర్టీ ఇన్ ఇండియా గ్రంథ రచయిత – నీలకంఠ రథ్ అండ్ దండేకర్
సి. చాయిస్ ఆఫ్ టెక్నిక్స్ గ్రంథ రచయిత – అమర్త్యసేన్
డి. ప్లానింగ్ అండ్ పూర్ గ్రంథ రచయిత – బీఎస్ మిన్హాస్

1) ఎ, బి  2) బి, సి, డి
3) అన్నీ సరైనవి  4) అన్నీ తప్పు

**9. 'Regional Disparities & the Povery in India' అనే గ్రంథాన్ని రాసిందెవరు?**

1) లారెంజ్  2) గినీ
3) గౌరవ్ దత్ అండ్ మార్టిన్ రావలియన్
4) నీలకంఠ రథ్ అండ్ దండేకర్

**10. భారత్ నిర్మాణ్ అనే పథకంలో లేని అంశాలను గుర్తించండి?**

ఎ. గ్రామీణ తాగునీరు  బి. నీటిపారుదల
సి. గ్రామీణ విద్యుత్  డి. గ్రామీణ రహదారులు
ఇ. గ్రామీణ టెలిఫోన్  ఎఫ్. గ్రామీణ విద్య
జి. గ్రామీణ వైద్యం  హెచ్. గ్రామీణ గృహాలు

1) ఎఫ్, జి
2) హెచ్, జి
3) ఎఫ్, ఇ
4) ఎ, డి, ఎఫ్

**11. 2011-12లో రంగరాజన్ కమిటీ నివేదికలో సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. అత్యధిక పేదరిక శాతం గల రాష్ట్రం- ఛత్తీస్‌గఢ్
బి. తక్కువ పేదరిక శాతం గల రాష్ట్రం- గోవా
సి. అత్యధిక పేదరిక శాతం గల కేంద్రపాలిత ప్రాంతం- దాద్రానగర్ హవేలి
డి. తక్కువ పేదరిక శాతం గల కేంద్రపాలిత ప్రాంతం- అండమాన్ నికోబార్ దీవులు

1) అన్నీ సరైనవి  2) బి, సి, డి
3) ఎ, డి  4) ఎ, సి, డి

**12. బహుముఖ పేదరిక సూచీ (మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్)ని ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?**

1) 2009  2) 2010
3) 2011  4) 2012

**13. భారతదేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత కింది వేటితో సంబంధం కలిగి ఉంది?**

ఎ. వ్యవసాయ రంగం
బి. పారిశ్రామిక రంగం
సి. గ్రామీణ ప్రాంతాలు
డి. పట్టణ ప్రాంతాలు

1) ఎ, బి  2) సి, డి
3) ఎ, సి  4) బి, డి

**14. కింది వాటిలో గ్రామీణ అభివృద్ధిలో అనుసంధానం చేయడానికి ఎక్కువ అవకాశం ఉన్న కార్యక్రమం?**

1) లేబర్ బడ్జెట్ ప్రిపరేషన్‌ను మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద
2) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన హామీ ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయడం
3) గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక
4) జాతీయ సామాజిక సహాయ కార్యక్రమంలో లబ్ధిదారుల ఎంపిక

**15. కింది వారిలో పేదరిక రేఖను సూచించింది?**

1) నీలకంఠ రథ్ అండ్ దండేకర్
2) లక్డావాలా  3) రంగరాజన్
4) సురేష్ టెండూల్కర్

**16. పట్టణ ప్రాంతాల్లో పేదరికాన్ని అంచనా వేయడానికి 2010లో నియమించిన కమిటీ?**

1) ఎన్‌సీ సక్సేనా
2) ఎస్ఆర్ హాషీం
3) సురేష్ టెండూల్కర్  4) రంగరాజన్

**17. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. అర్థశాస్త్రంలో నోబెల్ 1968 నుంచి ప్రారంభమయ్యింది
బి. అమర్త్యసేన్ 1998లో సంక్షేమ అర్థశాస్త్రంలో నోబెల్ పొందారు
సి. అభిజిత్ బెనర్జీ 2019లో అంతర్జాతీయ పేదరికంలో నోబెల్ పొందారు

1) అన్నీ సరైనవే  2) ఎ, బి
3) ఎ, సి  4) బి, సి

**18. పేదరిక నిర్మూలనకు సంబంధించి సరైనవి గుర్తించండి?**

ఎ. గరీబీ హఠావో అనే నినాదం ఇచ్చినది- ఇందిరాగాంధీ
బి. 20 సూత్రాల పథకాన్ని 5వ ప్రణాళికలో ప్రవేశ పెట్టారు
సి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేసిన సంవత్సరం- 2005

1) అన్నీ సరైనవే  2) బి, సి
3) ఎ, సి  4) ఎ, బి

**19. కింది వాటిలో ఏవి పూర్తిగా సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనలో విలీనమయ్యాయి?**

ఎ. సమగ్ర ఆవాస్ యోజన
బి. జవహర్ గ్రామ సమృద్ధి యోజన
సి. ఎంప్లాయ్‌మెంట్ ఎండ్యూరెన్స్ స్కీమ్
డి. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన

1) ఎ, బి  2) ఎ, బి, సి
3) బి, సి  4) ఎ, డి

**20. అంత్యోదయ అన్న యోజనను ఎప్పుడు ప్రారంభించారు?**

1) 2001  2) 2000
3) 2003  4) 2004

**21. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రధానంగా ఏ ఉద్దేశంతో ప్రారంభించారు?**

1) అక్షరాస్యత పెంపు ద్వారా ప్రజల్లో అభివృద్ధి సాధించడం
2) ప్రజలు పాల్గొనడం ద్వారా గ్రామ సర్వతో ముఖాభివృద్ధి సాధించడం
3) స్థానిక వనరులపై సామాన్య ప్రజల నియంత్రణ పెంచడం
4) యాంత్రిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి పెంచడం

**22. డ్వాక్రా పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం?**

1) 1982  2) 1990
3) 1992  4) 1985

**23. పేదరిక కమిటీలకు సంబంధించి సరికానిది?**

ఎ. డా. వైకే అలఘ్ కమిటీ- 1977
బి. లక్డావాలా కమిటీ- 1989
సి. సురేష్ టెండూల్కర్ కమిటీ- 2005
డి. రంగరాజన్ కమిటీ- 2014

1) సి, డి  2) ఎ, బి, సి
3) డి  4) బి, సి

**24. భారతదేశంలో పేదరికానికి దోహదం చేసేది ఏది?**

ఎ. మితిమీరిన విద్య, నైపుణ్యాలు
బి. భూమి, ఇతర వనరుల అసమాన పంపిణీ
సి. తక్కువ వేతనాలు, అల్పమైన పని పరిస్థితులు
డి. లింగ అసమానత

1) ఎ, బి  2) బి, సి, డి
3) ఎ, బి, సి  4) సి, డి

**25. సాధారణంగా ఆదాయం, సంపద, వినియోగ అసమానతలు అధికంగా ఉంటే పేదరికం?**

1) తక్కువగా ఉంటుంది
2) ఎక్కువగా ఉంటుంది
3) సమానంగా ఉంటుంది
4) ఎటువంటి సంబంధం లేదు

**26. కింది వాటిలో ఏది గ్రామీణ ఉపాధి పథకం కాదు?**

ఎ. R.P.W- రూరల్ పబ్లిక్ వర్క్స్
బి. E.A.S- ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్
సి. S.A.P- స్ట్రక్చరల్ అడ్జస్ట్‌మెంట్ ప్రోగ్రామ్
డి. RLEGP- రూరల్ ల్యాండ్‌లెస్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రామ్

1) ఎ, బి  2) సి
3) బి, డి  4) ఎ, బి, డి

**27. చక్రీయ నిరుద్యోగిత ఏర్పడటానికి ఏ ఆర్థిక అంశం తోడ్పడుతుంది?**

1) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
2) సామాజిక ఆర్థిక వ్యవస్థ
3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ
4) స్థిర ఆర్థిక వ్యవస్థ

**28. కింది వాటిలో భారతదేశ వ్యవసాయ రంగంలో కనిపించే నిత్యకృత్యమైన సాధారణ లక్షణం?**

1) బహిరంగ నిరుద్యోగిత
2) రుతు సంబంధ నిరుద్యోగిత
3) సంఘృష్ట (ఘర్షణ) నిరుద్యోగిత
4) చక్రీయ నిరుద్యోగిత

**29. పేదరికాన్ని కింది వాటిలో దేని ప్రకారం గణిస్తారు?**

1) సంపద స్థాయి  2) పని గంటలు
3) భూ కమతాలు
4) ఆదాయంతో సంబంధం గల వినియోగం

**30. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్‌ను ప్రవేశపెట్టిన రాష్ట్రం?**

1) తమిళనాడు  2) కేరళ
3) ఆంధ్రప్రదేశ్  4) మహారాష్ట్ర

**31. కింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**

ఎ. సంవత్సర కాలంలో ఆరు నెలలు లేదా 183 రోజుల కంటే తక్కువ కాలం పని చేసే వారిని ఉపాంత శ్రామికులు అంటారు
బి. సంవత్సర కాలంలో ఆరు నెలలు లేదా 183 రోజుల కంటే ఎక్కువ కాలం పని చేసే వారిని ప్రధాన శ్రామికులు అంటారు

1) ఎ  2) బి  3) ఎ, బి  4) ఏదీకాదు

**32. ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత శూన్యంగాను, రుణాత్మకంగాను ఉంటుందని పేర్కొన్నది?**

1) రగ్నార్ నర్క్స్  2) జోన్ రాబిన్‌సన్
3) ఆర్థర్ లూయిస్  4) లక్డావాలా

**33. 2011-12 సంవత్సరం రంగరాజన్ కమిటీ రిపోర్ట్ ప్రకారం గ్రామీణ పేదరిక శాతం?**

1) 26.4 శాతం  2) 30.9 శాతం
3) 29.5 శాతం  4) 8.7 శాతం

**34. కింది వాటిలో అత్యధికులు ఉపాధి పొందుతున్న రంగం?**

1) వ్యవస్థీకృత రంగం
2) సేవల రంగం
3) అవ్యవస్థీకృత రంగం
4) ఏదీకాదు

**35. కింది వాటిని జతపర్చండి.**

ఎ. ఘర్షణ నిరుద్యోగం — 1. సాంకేతికతలో మార్పులు లేదా వస్తువులు, సేవల డిమాండ్
బి. నిర్మాణాత్మక నిరుద్యోగం — 2. నైపుణ్యాలు లేదా విద్య లేకపోవడం వల్ల నిరుద్యోగం
సి. చక్రీయ నిరుద్యోగం — 3. పరిశ్రమల్లో కాలానుగుణ హెచ్చుతగ్గుల కారణంగా నిరుద్యోగం
డి. కాలానుగుణ నిరుద్యోగం — 4. ఆర్థిక లాభాల క్షీణత లేదా మాంద్యం కారణంగా నిరుద్యోగం

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-1, బి-4, సి-2, డి-3

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-1, | 4-3, |
| 5-4, | 6-2, | 7-4, | 8-3, |
| 9-3, | 10-1, | 11-1, | 12-2, |
| 13-3, | 14-3, | 15-1, | 16-2, |
| 17-4, | 18-1, | 19-3, | 20-2, |
| 21-2, | 22-1, | 23-3, | 24-2, |
| 25-2, | 26-2, | 27-1, | 28-2, |
| 29-4, | 30-4, | 31-3, | 32-2, |
| 33-1, | 34-3. | 35-2. | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

